—యస్.జయశ్రీ

లవ్ ట్రా(ప్)క్

# ఇది మల్లెల వేళయనీ...

మల్లెలు – అప్పుడే విచ్చుకొంటున్నాయ్.

ట్రే నిండా మల్లెలు – ఎదురుగా సుజాత కూర్చొని చూస్తోంది.

దోసిటనిండా తీసుకొని వాసనచూస్తూ – గుండె నిండా గాలి పీల్చింది.

అబ్బా!... మధురం!

దోసిట్లోని పూలు అలాగే బెడ్‌పైకి విసిరింది.

కిలకిలా నవ్వాయి మల్లెలు.

మరికొన్ని చల్లింది... ఊహూ... అలాకాదు ట్రే మొత్తం ఎత్తిపోసింది.

ఆకాశం నించి కిందపడే వర్షపు చినుకుల్లా పూలు బెడ్‌మీద జలజలా పడ్డాయి.

ఆనందంగా చూస్తూ భర్త 'రామం' గురించి ఆలోచిస్తోంది.

* * *

"సుజా..."

"ఊ..."

"సరిగ్గా సంవత్సరం క్రితం ఇ
రోజు ఇదే టైంకి నా స్వంతమయ్యా
గదూ...!"

"ఊ... ఆ రోజు నాకు ఇ
మంచంమ్మీద ఖాళీలేకుండా మల్లె
చల్లాలని ఉందండి. కానీ నేను అలా చే
నా ఫ్రెండ్స్ వెక్కిరిస్తారని సిగ్గుతో...
ఆపైన మాట్లాడ నీయలేదు రామం
రెండు నిమిషాల తర్వాత–

"మై స్వీట్ వైఫ్... ఇలాగే ప్ర
సంవత్సరం మల్లెల సువాసనలతో మ
మ్యారేజ్ డే జరుపుకుందాం"

"వచ్చే సంవత్సరం కుదరదు
నవ్వుని బిగబట్టి సీరియస్‌గా అం
సుజాత.

"ఏం...?" కలవరపాటుగ
అడిగాడు రామం.

"మీకు – నాకు మధ్య మనపా
ఉంటుందిగా"

" ... నిజమే...? ఏమంటోం
మనపాప?" ఆప్యాయంగా ఆమె పొట్ట
తడిమాడు.

దబదబా తలుపులు త దుతున్నార
ఎవరో! ఉలిక్కిపడి ఊహల్లోం
బయటపడింది సుజాత. ఓహ్ ఇదంత
తన ఊహేనా... భారంగా నడుస్తూ వెళ్
తలుపు తీసింది.

* * *

ఎదురుగ్గా రామం.

ముఖమంతా చిరాగ్గా పెట్టి "ఏ
ఇంతసేపు ఏంచేస్తున్నావ్ లోపల
తలుపు తీయటానికి గంట పట్టింది'
విసుక్కుంటూ లోపలికొచ్చాడు రామం

బెడ్‌వైపు చూసి "నీకేమన్నా దయ్యం
పట్టిందా? ఆ పూలేమిటి?'
వెటకారంగా అంటున్నాడు.

"ఈ రోజు మన మ్యారేజ్ డే'
అంది.

"నోర్మయ్... నువ్వూ...
పొట్ట... అయినా సావిదానిలా ఈ
మల్లెపూలేమిటి ఈమంచం మీద
చల్లడం", బెడ్‌షీట్ లాగి విదిలించాడు.

మల్లెలు అన్నీ నేల రాలాయి.

సుజాత ఏం మాట్లాడాలో అర్థంకాక
వెర్రిదానిలా చూస్తోంది.

దూరంగా బురదలో దొర్లుతున్న
పందులు కనిపించాయి.

మంచం మీద మల్లెలు...

దానికి కూడా ఒక పెన్నుందాలి..
నిట్టూర్చింది భార్యామణి.

